సంచలన వార్తలకు
# నేడు
TELUGU DAILY

శుక్రవారం 4.4.2025 | హైదరాబాద్ సంపుటి 2 సంచిక 336 | పేజీలు - 4 వెల:రూ.2 www.nedudailynews.com

# వాన జోరు

సిటీబ్యూరో, నేడు న్యూస్: రాజధాని హైదరాబాద్ నగరంలో గురువారం మధ్యాహ్నం వాన దంచికొట్టింది. సుమారు అర గంటకు పైగా కుండపోత వర్షం కురిసింది. ఈ భారీ వర్షానికి వరద పోటెత్తింది. నగరంలోని లోతట్టు ప్రాంతాలతో పాటు రోడ్లన్నీ జలమయం అయ్యాయి. దీంతో పలు చోట్ల భారీగా ట్రా ఫిక్ జామ్ ఏర్పడింది. రోడ్లపై నీరు నిలవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఖైరతాబాద్ ప్రధాన రహదారిపై భారీగా వరద నీరు నిలిచిపోయింది. దీంతో ఖైరతాబాద్ పంజాగుట్ట మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఖైరతాబాద్ నుంచి పంజాగుట్ట వైపు వెళ్లే వాహనాలను దారి మళ్లిస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు తాజ్ కృష్ణా వైపు వాహనాలను మళ్లిస్తున్నారు. ఖైరతాబాద్‌లో మెర్క్యూరి హోటల్ వద్ద కారుపై ఓ చెట్టు కూలింది. ఈ ప్రమాదం నుంచి ఇద్దరు మహిళలు సురక్షితంగా బయటపడ్డారు.





# వెబ్‌సైట్‌లో సుప్రీంకోర్టు...
## జడ్జీల ఆస్తుల వివరాలు

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఇవాళ సంచలన నిర్ణయం తీసుకున్నారు. తమ వ్యక్తిగత ఆస్తుల వివరాలను వెల్లడించేందుకు నిర్ణయించారు. పారదర్శకతతో పాటు ప్రజల్లో న్యాయ వ్యవస్థ పట్ల విశ్వాసాన్ని నింపేందుకు ఈ చర్యకు పూనుకున్నారు. డిక్లరేషన్ ద్వారా ఆస్తులు వివరాలను వెల్లడించేందుకు న్యాయమూర్తులు ఏకగ్రీవంగా అంగీకరించారు.

ఏప్రిల్ ఒకటో తేదీన జరిగిన ఫుల్ కోర్టు మీటింగ్‌లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. భారత ప్రధాన న్యాయమూర్తికి తమ ఆస్తులు వివరాలను వెల్లడించేందుకు జడ్జీలు నిర్ణయించారు. సుప్రీంకోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో ఆస్తుల వివరాలను అప్‌లోడ్ చేయనున్నారు. ఢిల్లీ హైకోర్టు జడ్జీ జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో డబ్బు దొరికిన అంశం వివాదాస్పదం కావడంతో సుప్రీం న్యాయమూర్తులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టమవుతోంది.
అసెట్స్‌ను డిక్లేర్ చేసే విధివిధానాలను త్వరలో ఖరారు చేయనున్నారు. వాస్తవానికి ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉన్న అందరు జడ్జీలు తమ ఆస్తుల వివరాలను డిక్లేర్ చేశారు. కానీ ఆ వివరాలను పబ్లిక్‌గా రిలీజ్ చేయలేదు.

# సచివాలయ ముట్టడి

ఖైరతాబాద్, నేడున్యూస్: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం నిలిపివేయాలని, విద్యార్థులపై దాడులు, లాఠీచార్జిలు, అరెస్టులు ఆపాలని, ఉస్మానియా యూనివర్సిటీలో వీసీ ఇచ్చిన అప్రజాస్వామిక సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు కదం తొక్కాయి. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ సంఘాల నాయకులు, కార్యకర్తలు ఒక్కసారిగా అమరవీరుల స్థూపం నుంచి సచివాలయం వైపునకు భారీ ర్యాలీగా బయలుదేరారు. దీంతో పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నించగా, వారిని తోసుకుంటూ సచివాలయం ముట్టడికి యత్నించగా, పోలీసులు, విద్యార్థుల మధ్య తీవ్ర తోపులాట జరిగింది. ఈ తోపులాటలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్ రెడ్డికి గాయాలయ్యాయి. అరెస్టు చేసిన విద్యార్థులను బేగంబజార్, కంచన్‌బాగ్, గోషామహల్, రాంగోపాల్‌పేట్ పోలీసు స్టేషన్లకు తరలించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్, సహాయ కార్యదర్శులు ప్రశాంత్,

మిగతా 2లో





# వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యసభ ముందుకు...

చర్చ ప్రారంభించిన కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు
ఢిల్లీ: వివాదాస్పద వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యసభ ముందుకు వచ్చింది. గురువారం మధ్యాహ్నం ఈ బిల్లును ఎగువ సభలో కేంద్రం ప్రవేశపెట్టింది. ఈ బిల్లును కేంద్ర న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి కిరణ్ రిజిజు సభలో ప్రవేశపెట్టి చర్చ ప్రారంభించారు. చర్చ అనంతరం ఓటింగ్ నిర్వహించనున్నారు. రాజ్యసభలో ఈ బిల్లు ఆమోదం పొందాలంటే 119 మంది సభ్యుల మద్దతు అవసరం ఉంటుంది. అయితే, బీజేపీకి సొంతంగా 98 మంది ఎంపీల బలం ఉంది. మిత్రపక్షాలతో కలిపి 125 మంది సభ్యుల మద్దతు ఉంటుంది. మరోవైపు, వక్ఫ్ సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం లభించిన విషయం తెలిసిందే. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు ఈ బిల్లును కేంద్ర న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి కిరణ్ రిజిజు లోక్‌సభలో ప్రవేశపెట్టగా.. 12 గంటల పాటు అంటే అర్ధరాత్రి 12 వరకూ దీనిపై చర్చ సాగింది. అనంతరం ఓటింగ్ జరిగింది. ఈ బిల్లుకు అనుకూలంగా 282 మంది ఓటు వేశారు. 232 మంది దీన్ని వ్యతిరేకించారు. అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో ఈ బిల్లుకు ఓటింగ్ ద్వారా ఆమోదం లభించింది.

### బుల్‌డోజ్ చేశారు: సోనియా గాంధీ

వక్ఫ్ బిల్లును లోక్‌సభలో 'బుల్‌డోజ్' చేశారని కాంగ్రెస్ అగ్రనేత్రి సోనియా గాంధీ విమర్శించారు. వివాదాస్పద పరిస్థితులు, ఉద్రిక్త వాతావరణం మధ్య లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లు 2024 ఆమోదం పొందిందని అన్నారు. వక్ఫ్ బిల్లు విషయంలో తమ పార్టీ వైఖరి స్పష్టంగా ఉందని సోనియా తెలిపారు. ఈ బిల్లును రాజ్యాంగంపై దారుణమైన దాడిగా ఆమె అభివర్ణించారు. ఈ బిల్లుపై లోక్‌సభలో 12 గంటల పాటు చర్చించినప్పటికీ ప్రతిపక్షాల సభ్యులకు ఎక్కువగా మాట్లాడే అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. ఈ బిల్లు దేశ

మిగతా 2లో



# భగ్గుమన్న రైతన్నలు

*ధాన్యంతో మార్కెట్ ముందు రాస్తారోకో *కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంపై ఆగ్రహం

తొగుట: ఆరుగాలం కష్టించి పండించిన పంటను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సిగ్గు చేటని సొసైటీ చైర్మన్ కే.హరికృష్ణారెడ్డి మండిపడ్డారు. మండల కేంద్రమైన తొగుట వ్యవసాయ మార్కెట్‌లో పొద్దు తిరుగుడు ధాన్యం కొనుగోళ్లు గత 15 రోజులుగా నిలిచిపోవడంతో రైతులతో కలిసి పొద్దు తిరుగుడు ధాన్యాన్ని పరిశీలించారు.
15 రోజులుగా ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు ఆగ్రహానికి లోనయ్యారు. పొద్దు తిరుగుడు ధాన్యంతో మార్కెట్ ముందు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కే.హరికృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కోడ్‌లో గత నెల 3న తొగుటలో పొద్దుతిరుగుడు కేంద్రాన్ని ప్రారంభించారని, కేవలం 3300 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేసి గత నెల 21 వరకే నిలిపి వేయడం జరిగిందన్నారు. కేసీఆర్ హయాంలో చివరి గింజ వరకు కొనుగోలు చేయడం జరిగిందని గుర్తు చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతో రైతులు పడరాని పాట్లు పడుతున్నారని, కొద్ది రోజుల్లో వరి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమైతే.. ధాన్యం పోయడానికి కూడా స్థలం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోళ్లు ప్రారంభించి చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని కోరారు. లేని పక్షంలో రైతులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి మాట్లాడుతూ.. మార్పు రావాలి అంటే కాంగ్రెస్ రావాలన్నారని, వారు కోరుకున్న మార్పు వొచ్చిందన్నారు. తెలంగాణలో ఎక్కడ చూసినా ఎరువులు, విత్తనాలు, కొనుగోళ్ల కోసం, సాగునీరు, తాగునీరు కోసం, కరెంటు కోసం, ధాన్యం కొనుగోళ్ల కోసం ఆందోళనలు చేస్తున్నారన్నారు.

### అష్టకష్టాలు పడుతున్నారు..

తెలంగాణలో కేసీఆర్ హయాంలో వేసిన పంట ఎండిపోయిన దాఖలాలు కనిపించలేవని, నేడు అంతటా పంటలు ఎండిపోతున్నాయని,

మిగతా 2లో

# హెచ్‌సీయూలో సంబురాలు

హైదరాబాద్: కంచ గచ్చిబౌలి భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ చర్యలు అన్నీ నిలిపివేయాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెచ్‌సీయూలో విద్యార్థులు సంబురాలు నిర్వహించారు. సుప్రీంకోర్టు తీర్పుతోనైనా రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలు విరమించుకోవాలని విద్యార్థులు సూచించారు. జీవ వైవిధ్యాన్ని కాపాడుకునేందుకు పోరాటం కొనసాగిస్తామని తేల్చిచెప్పారు.

మిగతా 2లో



# టారిఫ్‌ల నుంచి మినహాయింపు

వైట్‌హౌస్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పినట్లుగానే చేశారు. ఏప్రిల్ 2న భారత్ సహా ప్రపంచ దేశాలపై ప్రతీకార సుంకాలను ప్రకటించారు. ఒక్కో దేశానికి ఒక్కో టారిఫ్‌ను విధించారు. అత్యధికంగా కంబోడియా దిగుమతులపై 49 శాతం, భారత్‌పై 26 శాతం టారిఫ్‌ను వసూలు చేయనున్నట్లు ప్రకటించారు. అయితే, ఆయన పరస్పర సుంకాల ప్రకటన నుంచి కొన్ని దేశాలకు మినహాయింపు లభించింది. అందులో రష్యాతో పాటు ఉత్తర కొరియా, బెలారస్, క్యూబా సహా పలు దేశాలు ఉన్నాయి. ఆయా దేశాలపై ఇప్పటికే పలు ఆంక్షలు ఉన్న

మిగతా 2లో




# చర్యలు నిలిపివేయాలి



న్యూఢిల్లీ: కంచ గచ్చిబౌలి భూముల విషయంలో హైకోర్టు రిజిస్ట్రార్ మధ్యంతర నివేదికను సుప్రీంకోర్టుకు పంపింది. ఈ నివేదికను పరిశీలించిన అనంతరం కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ చర్యలు అన్నీ నిలిపివేయాలంటూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ప్రతివాదిగా కోర్టు చేర్చింది. అత్యవసరంగా కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరం ఏంటని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. తమ ప్రశ్నలకు సీఎస్ సమాధానం చెప్పాలని కోర్టు ఆదేశించింది. ఇది చాలా తీవ్రమైన అంశం అని జస్టిస్ గవాయ్ ధర్మాసనం పేర్కొంది. అఫిడవిట్ దాఖలు చేయాలని కోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నెల 16న తదుపరి విచారణ చేపట్టనుంది సుప్రీంకోర్టు.కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హైకోర్టులో గురువారం మరోసారి విచారణ జరిగిన సంగతి తెలిసిందే. 400 ఎకరాల్లో చెట్ల నరికివేత పనులు ఆపాలని దాఖలైన పిటిషన్లపై హైకోర్టు స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కేసు విచారణను ఈ నెల 7వ తేదీకి వాయిదా వేసింది. అప్పటి వరకు ఆ భూముల్లో ఎలాంటి పనులు

మిగతా 2లో

## గిల్లాఫ్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



మేడ్చల్ నేడు న్యూస్: అజ్మీర్ షరీఫ్ దర్గాలో అలంకరించబడిన రంగురంగుల వస్త్రమైన గిలాఫ్ ను మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి ఆవిష్కరించారు. బోయినపల్లి క్యాంప్ కార్యాలయంలో గిలాఫ్ ను ఆవిష్కరించి మాజీ కోఆప్షన్ సభ్యులు మహబూబ్ అలీ కి అందజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం మైనార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రత్యేక ప్రార్థన చేశారు . ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, మైనార్టీ ప్రెసిడెంట్ అబిద్, లల్లు, యూసుఫ్, నసిర్ తాజ్ అజార్ పాల్గొన్నారు.

## గుంపెళ్లగూడెంలో ఇంటి మణిదీపం



కారేపల్లి నేడు న్యూస్. కారేపల్లి మండలం గుంపెళ్లగూడెంలో మూతి రామ కృష్ణాస్వప్న దంపతులకు ఆడ పిల్ల జన్మించటంతో మండల అధికారులు ఆ గ్రామంలో ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలిక తల్లి దండ్రులను శాలువతో సన్మానించి స్వీట్, ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. ఈసందర్బంగా మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్బాబు, ఎంపీడీవో జీ.సురేందర్ లు మాట్లాడుతూ లింగ వివక్షత లేని సమాజం కోసం అడ పిల్లల సంరక్షణ కోసం జిల్లా కలెక్టర్ చేపట్టిన ఇంటి మణిదీపం కార్యక్రమానికి మంచి స్పందన వస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సూపర్వైజర్ దేవేంద్ర, గ్రామపంచాయతీ కార్యదర్శి భూక్యా వెంకటేష్, ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### రాజీవ్ యువవికాసంపై అవగాహన

నిరుద్యోగ యువతియువకులకు ఉపాధీ చూపే రాజీవ్ యువ వికాసంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్బాబు, ఎంపీడీవో సురేందర్ లు అన్నారు. పథకంలో గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని జీపీ కార్యదర్శులను కోరారు. అన్ లైన్ చేసిన దరఖాస్తులు ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని లబ్ధిదారులను కోరారు.

## నూతన సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం



భద్రాద్రి బ్యూరో,నేడున్యూస్; కరకగూడెం మండలంలో 50 లక్షల అంచనా ఖర్చుతో నూతనంగా నిర్మించిన పలు సిసి రోడ్లకు రిబ్బన్ కట్ చేసి గురువారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ప్రారంభించారు.కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఇక్బాల్ హుస్సేన్, మండల ప్రజలు, కార్యకర్తలు, ఎమ్మెల్యే పాయంకు ఘన స్వాగతం పలికారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల పర్యటనలో భాగంగా చోప్పాలా గ్రామపంచాయితీ తుమ్మలగూడెం పంచాయితీ, అనంతరం పంచాయితీ పద్మాపురం, పంచాయితీ పరిధిలోగల గ్రామాలలో 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన,పలు సిసి రోడ్ల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా విచ్చేసి సీసీ రోడ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనంతరం గ్రామస్తులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తేగ తక్షణమే స్పందించి తగు అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఇచ్చిన మాట ప్రకారంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయించి ప్రజల కష్టాలను తీరుస్తున్న ఎమ్మెల్యే పాయం కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్ , పోలెబోయిన శ్రీవాణి , ఎర్ర సురేష్ , రాందాస్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.



ఆందోల్ నియోజకవర్గం లో సన్న బియ్యం పంపిణీలో మహిళల ధూంధాం. రేషన్ కార్డ్ ఇవ్వకుండా సన్నబియ్యం ఎవరికిస్తారంటూ మహిళల అందోళన. ఇచ్చిన మాట తప్పారంటూ బూతుపురాణం అందుకున్న మహిళలు. మహిళల ఆందోళన మధ్యనే కార్యక్రమం ముగించిన మంత్రి దామోదర. వీడియోలు తీయకుండా అష్టకష్టాలు పడ్డ పోలీసులు, నాయకులు. తన కార్యక్రమంలో మీడియా వెళ్ళేవారు వీడియోలు తీయొద్దంటు బెదిరించి తన దారికి తెచ్చుకున్న మంత్రి దామోదరంరాజనర్సింహ.

# తిరు కల్యాణ బ్రహ్మోత్సవాలు గరుడ పట ఆవిష్కరణ

ఘనంగా జరుగుతున్న శ్రీరామనవమి తిరు కల్యాణ బ్రహ్మోత్సవాలు గరుడ పట ఆవిష్కరణ ఏప్రిల్ 6న కల్యాణోత్సవం



భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో శ్రీరామనవమి తిరు కల్యాణ బ్రహ్మోత్స వాలు ఘనంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈరోజు గరుడ పట ఆవిష్కరణ జరిగింది. మంగళ వాయిద్యాల నడుమ రాజ వీధిలోని చిన్న జీయర్ మఠానికి చేరుకున్న ఆలయ వైదిక బృందం అక్కడ గరుడ పటలేఖనం గరుడపట ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.గరుడ పాట ఆవిష్కరణ ఉత్సవంలో శ్రీశ్రీశ్రీ రామానుజ దేవనాథ జీయర్ స్వామి పాల్గొన్నారు. అనంతరం సీతాలక్ష్మణ సమేత శ్రీరామచంద్ర స్వామికి తిరువీధి సేవ ఘనంగా జరిగింది. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం అగ్ని ప్రతిష్ట ధ్వజారోహణం బేరి పూజ దేవత ఆహ్వానం వేడుకలు జరగనున్నాయి.ఏప్రిల్ 5న సాయంత్రం సీతారాములకు ఎదుర్కోలు మహోత్సవం జరగనుంది. ఏప్రిల్ 6 న ఉదయం 10:30 గంటల నుంచి 12:30 గంటల వరకు మిథిలా స్టేడియంలో సీతారాముల కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. ఏప్రిల్ 7 మహా పట్టాభిషేకం వేడుక జరగనుంది. భద్రాచలంలో సీతారాముల కల్యాణం ఏర్పాట్లను శుక్రవారం మంత్రి తుమ్మల పర్యవేక్షించనున్నారు.భద్రాద్రి రాముని దర్శన వేళలు : తెల్లవారుజామున 4.30 గంటలకు సుప్రభాత సేవలో రూ.200 టిక్కె పాల్గొనవచ్చు. ఉదయం 5.30 నుంచి 7.00 గంటల వరకు బాలభోగం నివేదన ఉంటుంది. ఉదయం 8.30 నుంచి 9.30 గంటల వరకు సహస్ర నామార్చన నిర్వహిస్తారు. రూ.200 టిక్కె ఒక్కరు లేదా దంపతులకు అవకాశం ఉంటుంది. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూసి ఉంచుతారు.మధ్నాహ్నం 3 గంటల నుంచి రాత్రి 9.30 వరకు దర్శనాలు కల్పిస్తారు. రాత్రి 7 గంటలకు దర్బారు సేవను వీక్షించవచ్చు. రూ.100 రుసుముపై ప్రత్యేక దర్శనం ఉంటుంది. టికెట్లు ఏవీ లేకుండా పడమర మెట్ల వైపు నుంచి రాజగోపురం గుండా మూలవిరాట్టును దర్శినం చేసుకోవచ్చు.

స్థానికులు మంగళ, బుధ, గురు వారాల్లో సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు తమ గుర్తింపు కార్డుతో రూ.100 టికెట్ మార్గంలో ఉచిత దర్శనం చేసుకోవచ్చు. వృద్ధులు, పిల్లలు, చంటి పిల్లలు, దివ్యాంగులకు ప్రత్యేక దర్శనం కల్పిస్తారు.

## రాజీవ్ యువ వికాసం పథకం మీకు ఆ కార్డు ఉంటే ఇన్‌కమ్ సర్టిఫికేట్ అవసరం లేదు!




రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారులకు కీలక సూచన ఆదాయ ధ్రువీకరణ పత్రంతో పని లేదు ఆ కార్డు ఉంటే చాలు

రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి రేషన్ కార్డు ఉంటే ఆదాయ ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సిన అవసరం లేదని బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్య బట్టు స్పష్టం చేశారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం మీసేవ కేంద్రాల్లో భారీగా దరఖాస్తులు అందుతున్న నేపథ్యంలో బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్య బట్టు స్పష్టత ఇచ్చారు.మీసేవ కేంద్రాల ద్వారా 2016 తర్వాత తీసుకున్న కుల ధ్రువీకరణ పత్రం ఉంటే సరిపోతుందని, మళ్లీ కొత్తగా తీసుకోవాల్సిన అవసరం లేదని మల్లయ్య బట్టు తెలిపారు. మండల, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. దరఖాస్తులను నింపి ప్రజా పాలన కేంద్రాల్లో సమర్పించాలని బీసీ కార్పొరేషన్ ఎండీ తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటి వరకు 7లక్షల దరఖాస్తులు వచ్చినట్లు బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్య బట్టు వెల్లడించారు.ఏప్రిల్ 14 వరకు గడువు పెంపు : తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్ 14వ తేదీ వరకు రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల గడువును పొడిగించింది. రాజీవ్ యువ వికాసం స్కీమ్ కింద లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం యూనిట్ల విలువ ఆధారంగా రుణాలను 3 క్యాటగిరీలుగా విభజించింది. క్యాటగిరీ1 కింద రూ.లక్ష వరకు లోన్‌ను అందిస్తుంది. అందులో 80 శాతం రాయితీ ఉంటుంది. క్యాటగిరీ2 కింద రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు లోన్‌లను మంజూరు చేస్తుంది. అందులో 70 శాతం రాయితీని కల్పిస్తుంది. క్యాటగిరీ3 కింద రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల లోపు రుణాలను అందజేయనుండగా అందులో 60 శాతం రాయితీ కల్పిస్తారు.ఆఫ్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ : ఆఫ్‌లైన్‌లోనూ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. వరుసగా సెలవులు రావడం, కుల, ఆదాయ ధ్రువపత్రాలు సకాలంలో రాక ప్రజల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం గడువును ఈ నెల 14 వరకు పొడిగించింది. ఆన్లైన్లో దరఖాస్తులు సమర్పించలేని వారి కోసం బల్దియా కార్యాలయంలో, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రత్యేక సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ప్రభుత్వం విడుదల చేసిన దరఖాస్తు పత్రాలను పూరించి, అవసరమైన సర్టిఫికెట్లను జోడించి కేంద్రాలలో అందజేయాలి. అనంతరం అధికారులు దరఖాస్తులను క్రోడీకరించి ఆన్లైన్ చేయనున్నారు.

# జాతీయ యువజన పురస్కారానికి తెలంగాణ యువకుడి ఎంపిక



చిన్ననాడే తల్లిదండ్రులు చనిపోయారు. దీంతో ఆలనా పాలనా అక్కబావే చూసుకున్నారు. మానవ సేవే మాధవ సేవ అన్న స్వామి వివేకనంద మాటలే స్ఫూర్తిగా పెరిగాడు. 5వ తరగతిలోనే స్నేహితులతో కలిసి స్వామి వివేకనంద సేవా సంస్థ స్థాపించాడు. 13 ఏళ్లుగా పర్యావరణం, ప్లాస్టిక్ నిర్మూలన, వ్యవసాయాభివృద్ధి, రక్తదానం వంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నాడు. అంతేనా తనే స్వయంగా అవయవ దానం చేసి అందరికి ఆదర్శంగా నిలిచాడు. ఫలితంగా కేంద్రం ఇచ్చే ప్రతిష్టాత్మక నేషనల్ యూత్ అవార్డుకు ఎంపికయ్యాడు శివకుమార్.

తనవంతు ఏదైతే అది : చేసేది చిన్న సహాయమే అయినా దాని ప్రభావం చాలా ఉంటుంది అని అనుకున్నాడు శివ కుమార్. తన వంతు ఏమి చేయగలడో అని ఆలోచించి సేవ చేయడానికి ఉన్న ప్రతి అంశాన్ని వినియోగించుకున్నాడు. పెళ్లిళ్లు, దావత్లు అయినప్పుడు కొన్ని సందర్భాల్లో ఆహారం మిగిలిపోతుంది. దాన్ని పాడేయటమో లేదా పందులకు వేయడమో చేస్తుంటారు. కానీ అలా వృధా చేయకుండా దాన్ని గుడిసెల్లో, చిన్న చిన్న ప్రాంతాల్లో ఉండే వారికి పంచితే ఆకలి తీరుతుందని ఆలోచించాడు. దీని వల్ల ఆహారం వృధా కాదనుకున్నాడు. అలా చుట్టుపక్కల ప్రాంతాల్లో ఏవైనా ఫంక్షన్లు ఇలాంటివి జరిగితే వారి దగ్గరికి వెళ్లి మాట్లాడి, మిగిలిపోయిన ఆహారాన్ని పంచిపెట్టేవాడు.

ఇప్పుడు బెల్టు షాపు, బార్ లేని గ్రామాలు, ప్రాంతాలు ఉన్నాయా అంటే లేవు అన్న సమాధానమే వస్తుంది. ఇలాంటి కాలంలో విద్యార్థినులకు సమస్యగా మారిన వైన్ షాపులను ధర్నా చేసి తొలగించేలా చేశాడు శివకుమార్. ఉన్నతాధికారులు ఎవరూ స్పందించకపోవడంతో ఆనాటి సీఎం క్యాంపు ఆఫీస్ ముందు ధర్నాకి దిగి వైన్ షాపు తీసేయించాడు. దీంతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నాడు. అవయవదానం మీద ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాడు. అవకాశమొచ్చిందని తన 70శాతం కాలేయాన్ని దానం చేశాడు.

# పర్యాటక ప్రదేశాలు చూడడానికి వెళ్తున్నారా?



పర్యాటక ప్రదేశాల్లో సందర్శకులకు ఇబ్బందులు సాధారణంగా మారిన చోరీలు, వేధింపులు క్యాబ్స్‌లో వచ్చిన వారే లక్ష్యంగా దోపిడీలు

హైదరాబాద్ మహానగరంలోని పర్యాటక ప్రదేశాలను సందర్శించడానికి నిత్యం వేలమంది వస్తుంటారు. కానీ అలాంటి ముఖ్యమైన పర్యాటక ప్రదేశాల్లో భద్రత మాత్రం నామమాత్రంగా ఉంటోంది. రాష్ట్రంలో పర్యాటక విభాగానికి ప్రత్యేక విధానం తీసుకొచ్చి ఉపాధి అవకాశాలను పెంపొందించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

కానీ నగరాల్లో మాత్రం పర్యాటక ప్రదేశాల వద్ద భద్రత మాత్రం గాలిలో దీపంలా మారుతోంది. ముఖ్యంగా అత్యధిక పర్యాటకులు సందర్శించే గోల్కొండ, చార్మినార్, చౌమహల్లా ప్యాలెస్, మక్కా మసీదు, కుతుబ్ షాహీటూంబ్స్, పైగా టూంబ్స్, రేమండ్స్ సమాధీ, సాలార్‌జంగ్ మ్యూజియం, హుస్సేన్‌సాగర్, శిల్పారామం ప్రధాన ఆకర్షణగా ఉన్నాయి. వీటిని సందర్శించడానికి విదేశీయులు సైతం వస్తుంటారు.

### గోల్కొండ

తాజాగా రాష్ట్రంలో పర్యాటక ప్రదేశాల్లో జరుగుతున్న దారుణాల దృష్ట్యా ఈ విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నగరంలో జర్మనీ యువతిపై పర్యాటక ప్రదేశాలు తిప్పి చూపిస్తానని చెప్పి ఓ వ్యక్తి అత్యాచారానికి ఒడిగట్టడం, అలాగే నాగర్ కర్నూల్ జిల్లాలో ఆంజనేయస్వామి దర్శనానికి వెళ్లిన ఓ జంటలోని మహిళపై ఏడుగురు యువకులు అత్యాచారానికి పాల్పడటం వంటి ఘటనలు పర్యాటక ప్రదేశాల్లో భద్రత విషయంలో ఆందోళన రేకెత్తిస్తున్నాయి.

### పైగా టూంబ్స్

గోల్కొండలో ఆకతాయిల తిష్ఠ : గోల్కొండ కోటలో పర్యాటకుల భద్రత నామమాత్రంగా ఉంటోంది. పూర్తిగా ప్రైవేటు సెక్యూరిటీ ఉండగా వారు కూడా పరిమితంగానే ఉంటున్నారు. సున్నితమైన, కీలకమైన ప్రాంతాల్లో పది సెక్యూరిటీ సిబ్బంది కూడా ఉండటం లేదు. పర్యాటకులకు ఇక్కడ ఆకతాయిల వేధింపులు సర్వసాధారణం అయిపోయాయి. కొందరైతే ఇక్కడే నిత్యం తిష్ఠ వేసి పర్యాటకులను తప్పుదోవ పట్టించడమే కాకుండా సందర్శకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు.



గోల్కొండ కోటలోకి ప్రవేశానికి ప్రధాన ద్వారం నుంచి కాకుండా ఇతర ప్రదేశాల నుంచి కొందరు కోటలోకి ప్రవేశిస్తున్నారు. ఇక్కడ ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే పోలీసుల నిఘా ఎక్కువగా ఉంటోంది. ఈ కోటను సందర్శించే వారిలో ఎక్కువగా కుతుబ్‌షాహీ టూంబ్స్‌ను చూస్తారు. ఇక్కడ సెక్యూరిటీ సిబ్బంది తక్కువగా ఉంటారు. దీంతో ఏం జరిగినా పట్టించుకునేవారే లేరు. ఈ ప్రాంతాల్లో నిత్యం పర్యాటకుల పర్సులు, సెల్‌ఫోన్లు, హ్యాండ్ బ్యాగులు చోరీకి గురవుతున్నాయి. విదేశీ టూరిస్టులు ఎక్కువగా సందర్శించే పైగా టూంబ్స్, రేమండ్స్ సమాధి వద్ద భద్రత సిబ్బంది నామమాత్రంగానే గస్తీ కాస్తున్నారు.

### రేమండ్ సమాధి

క్యాబ్‌లలో వచ్చేవారే లక్ష్యంగా దోపిడీ : హైదరాబాద్‌లోని పర్యాటకుల్లో ఎక్కువ మంది క్యాబ్‌ల్లో పర్యాటక ప్రదేశాలకు వెళతారు. ఇలాంటి వారినే లక్ష్యంగా చేసుకుని దోపిడీలకు పాల్పడుతున్నారు. కొత్తవారిని గుర్తించి తప్పుదోవ పట్టించడం లేదంటే అధికరుసుం వసూలు చేయడం, ఇతర ప్రదేశాలను చూపిస్తామని చెప్పి భారీ మొత్తం డబ్బులు వసూలు చేస్తారు. పర్యాటక ప్రదేశాల్లో సిబ్బంది అంతంత మాత్రమే ఉండటంతో వీరు జేబులకు పని చెబుతున్నారు. గతేడాది గోల్కొండ కోటను 15.27 లక్షలమంది, చార్మినార్ను 12.9లక్షల మంది సందర్శించారు.

## సచివాలయ ముట్టడి

(మొదటిపేజీ తరువాయి)

అశోక్‌రెడ్డి, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్, మహేశ్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ మాట్లాడుతూ.. కాంగ్రెస్ కార్పొరేట్ వ్యవస్థలకు కొమ్ముకాస్తుందన్నారు. అందులో భాగంగానే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములను వారికి కట్టబెట్టే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కంచ గచ్చిబౌలిలో అర్థరాత్రి బుల్డోజర్లతో చెట్లను నరికివేస్తోందని, ఫలితంగా ఎన్నో వ్యనప్రాణులు మరణిస్తున్నాయన్నారు. జేసీబీలు, బుల్డోజర్లను అడ్డుకుంటున్న విద్యార్థులపై అమానుషంగా లాఠీ చార్జీలు చేస్తున్నారని, అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో వీసీ చర్యలు దారుణమని, విద్యార్థులకు చదువులు చెప్పే విశ్వవిద్యాలయాలను పోలీసుల చేత నిర్బంధించడం అప్రజాస్వామికమన్నారు. తక్షణమే వీసీ జారీ చేసిన సర్క్యూలర్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. హెచ్‌సీయూలో ప్రభుత్వ దమనకాండ ఆపకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు లెనిన్, తారాసింగ్, లిఖిత్, ఎఐఎస్ఎఫ్ నాయకులు గ్యార నరేశ్, చైతన్య, పీడీఎస్‌యూ విజృంభన నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యసభ ముందుకు...

(మొదటిపేజీ తరువాయి)

ప్రయోజనాలు, ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా మారుతుందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. నేడు ఈ బిల్లు ఎగువ సభ ముందుకు రాబోతోందని.. ఇక్కడ వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పార్టీ సభ్యులకు సూచించారు. ప్రతిపక్ష పార్టీల సమన్వయంతో రాజ్యసభలో ఈ బిల్లును తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని కేవలం కాగితానికి పరిమితం చేస్తూ మోదీ ప్రభుత్వం దేశాన్ని అగాధంలోకి నెడుతోందని, రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడమే బీజేపీ ప్రధాన ఉద్దేశమని సోనియాగాంధీ ఆరోపించారు. భారత దేశాన్ని తమ నిఘా నేత్రంగా మార్చుకోవాలని మోదీ ప్రభుత్వ ఉద్దేశాన్ని బహిర్గతం చేయాలని నేతలకు సూచించారు.

## హెచ్‌సీయూలో సంబురాలు

(మొదటిపేజీ తరువాయి)



కంచ గచ్చిబౌలి భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. భూముల్లో ప్రభుత్వ చర్యలన్నీ తక్షణం ఆపేయాలని ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన మధ్యంతర నివేదికను సుప్రీంకోర్టు పరిశీలించింది. వార్తా కథనాలను జస్టిస్ గవాయ్ ముందు అమికస్ క్యూరీ మెన్షన్ చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ప్రతివాదిగా చేర్చింది కోర్టు. హైకోర్టు రిజిస్ట్రార్ నివేదిక ఫొటోలు చూస్తే పరిస్థితి అర్థమవుతుందన్నారు. వందల యంత్రాలు మోహరించాల్సిన అవసరమేంటని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. అత్యవసరంగా కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. ఇది చాలా తీవ్రమైన అంశం అని కోర్టు పేర్కొంది. 3 రోజుల్లో 100 ఎకరాల్లో చెట్లు కొట్టివేత చిన్న విషయం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. చెట్ల కొట్టివేతకు అనుమతి తీసుకున్నారా..? అని కోర్టు ప్రశ్నించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు ఒక్క చెట్టు కూడా నరికివేయొద్దని కోర్టు ఆదేశించింది. అఫిడవిట్ దాఖలు చేయాలని సీఎస్‌ను కోర్టు ఆదేశించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు ఎలాంటి చర్యలు చేపట్టొద్దని కోర్టు ఆదేశించింది. ప్రభుత్వం మార్చి 15న వేసిన కమిటీ అధికారులూ జవాబు ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. ఉల్లంఘనలు జరిగితే సీఎస్ వ్యక్తిగత బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

## టారిఫ్‌ల నుంచి మినహాయింపు

(మొదటిపేజీ తరువాయి)

నేపథ్యంలో ఈ సుంకాలు వర్తించవని వైట్‌హౌస్ వెల్లడించింది. ఇప్పటికే అమెరికా ఆంక్షలు ఉన్న ఇరాన్, సిరియా దేశాలు మాత్రం సుంకాల దెబ్బను ఎదుర్కోక తప్పలేదు. ఆయా దేశాలపై 10, 40 శాతం సుంకం విధిస్తున్నట్లు తాజాగా అధ్యక్షుడు ప్రకటించారు.కాగా, గురువారం వైట్‌హౌస్‌లోని రోజ్ గార్డెన్‌లో నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పలు దేశాలపై ట్రంప్ టారిఫ్‌ల మోత మోగించారు. అన్ని దేశాల వారూ తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్లో విక్రయించుకోవచ్చని అధ్యక్షుడు తెలిపారు. అయితే, కనీసం 10 శాతం సుంకం చెల్లించాలని స్పష్టం చేశారు. ఇక అమెరికా ఉత్పత్తులపై అధిక సుంకాలు విధిస్తున్న ఇతర దేశాలపై మాత్రం.. ఆయా దేశాలు విధిస్తున్న సుంకాల్లో సగం మేర తాము విధిస్తున్నట్లు వెల్లడించారు. భారత్ తమ ఉత్పత్తులపై 52% సుంకం విధిస్తున్నందున, తాము 26% సుంకం విధిస్తున్నట్లు తెలిపారు. చైనాపై 34 శాతం, ఈయూపై 20 శాతం సుంకాలు విధించినట్లు తెలిపారు. కెనడా, మెక్సికో దిగుమతుల పైనా సుంకాలు ఇప్పటికే అమల్లో ఉన్నాయి. ఈక్రమంలోనే ఆయన తాజా ప్రకటనలో ఈ దేశాల ప్రస్తావన తేలేదు.

## చర్యలు నిలిపివేయాలి

(మొదటిపేజీ తరువాయి)

చేపట్టొద్దని ఆదేశించిన కోర్టు.. అప్పటిలోగా కౌంటర్ దాఖలు చేయాలని సూచించింది. హైకోర్టులో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాలపై కౌంటర్ దాఖలు చేసేందుకు ఏజీ హైకోర్టును గడువు కోరారు. ఈ మేరకు కోర్టు కేసును వాయిదా వేసింది.

## భగ్గుమన్న రైతన్నలు

(మొదటిపేజీ తరువాయి)

కరువు కటకాలు వస్తున్నాయని మండిపడ్డారు. ఎండింది పోగా పండిన కాస్త పంటను కూడా కొనుగోలు చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. రేవంత్ సర్కార్ రైతులకు ఒరుగబెట్టిందేమి లేదని.. రుణమాఫీలో ఫెయిల్ అయ్యారని, రైతు భరోసా అందడం లేదని.. రైతులు అష్టకష్టాలు పడుతున్నారన్నారు.ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతులు ఆందోళన చేస్తుంటే ఎస్ఐ రవి కాంత్ రావు జోక్యం చేసుకొని, మీ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. పొద్దు తిరుగుడు ధాన్యాన్ని వెంటనే కొనుగోళ్లు చేయాలని తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.

ఆందోళనలో సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు చిలువేరి మల్లారెడ్డి, బక్క కనకయ్య, మంగ నర్సింలు, మంగ యాదగిరి, నంధారం నరేందర్ గౌడ్, జహంగీర్‌తో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

*పాల్గొన్న టివి5 వైస్ చైర్మన్ సాంబశివరావు




మేడ్చల్ నేడు న్యూస్‌వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని టివి5 వైస్ చైర్మన్ సాంబశివరావు అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ 4వ వార్డులో ప్రతి సంవత్సరం మాదిరిగానే దివ్యాని ట్రస్ట్ చైర్మన్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని టీవీ5 వైఎస్ చైర్మన్ సాంబశివరావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో పది మందికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేస్తున్న మురళీకృష్ణ ను అభినందించారు. సమాజంపై గౌరవంతో ప్రజలకు మంచి చేయాలనే ఆశయంతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని సాంబశివరావు అన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాని ట్రస్ట్ చైర్మన్ మురళీ కృష్ణ, బీజేపీ నాయకులు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి, అమరం మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ అమరం సరస్వతీ, యాదగిరి గౌడ్, సుంకు నవీన్, చెంచాల సురేష్, కొండయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆ భూములపై రాద్ధాంతం తగదు

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఓరుగంటి బిక్షమయ్య..**



భద్రాద్రి బ్యూరో నేడు న్యూస్; అశ్వాపురం:హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిసరాల్లో ఉన్న 400 ఎకరాల భూమిని బిల్లీరావుకు చెందిన ఐఎంజీ సంస్థకు 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కేటాయించారు.చంద్రబాబు నాయుడు ఆ భూములను ఇతరులకు కేటాయించడం తెలంగాణ బీజేపీ దృష్టిలో న్యాయం. సహేతుకం. ఐఎంజీ సంస్థ ఈ 400 ఎకరాల్లో క్రీడా ప్రాంగణం కట్టకుండా ఈ భూమిని కొట్టేయాలని ప్రయత్నం చేసినప్పుడు తెలంగాణ బీజేపీ నేతలకు అది అన్యాయం అనిపించలేదు. ఎందుకంటే 2004లో బీజేపీ కూటమిలో టీడీపీ ఉన్నప్పుడు ఐఎంజీ సంస్థకు చంద్రబాబు 400 ఎకరాల స్థలాన్ని బదలాయించారు కాబట్టి, ఇప్పుడు బీజేపీ నేతలు ప్రస్తావించే తప్పులన్నీ అప్పుడు వాళ్లకు గుర్తురాలేదు. ప్రస్తుతం ఈ 400 ఎకరాలపై కాంగ్రెస్ ముఖ్యమంత్రులు కొట్లాడి, ఈ భూములను కాపాడి, వాటిని అమ్మి ఆ డబ్బును ప్రభుత్వ ఖజానాలో జమ చేయడం నేరమంటూ తెలంగాణ బీజేపీ నేతలు నానా యాగీ చేస్తున్నారు. మరి 2004లో ఐఎంజీ సంస్థకు ఈ భూములను అప్పచెప్పడం తెలంగాణ బీజేపీ నేతల దృష్టిలో నేరం అనిపించలేదా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు.అవకాశవాద రాజకీయాలు చేయకుండా ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాలని తెలంగాణ సమాజం బీజేపీ నేతలను నిలదీస్తుందని ఆయన బీజేపీ నేతలను డిమాండ్ చేశారు .

## అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకున్న మంగపేట ఎస్ఐ

ములుగు బ్యూరో నేడు న్యూస్; మంగపేట మండలం కమలాపురం రామన్నగూడెం క్రాస్ వద్ద 25000 విలువైన గంజాయినీ మరియు సరఫరా చేస్తున్న వ్యక్తిని చాకచక్యంగా పట్టుకున్న మంగపేట ఎస్సు టీవీ సూరి సిబ్బంది. మంగపేట ఎస్సు టీవీ సూరి తెలిపిన వివరాల ప్రకారం నింధితుడు కుమ్మరి మోహన్ రావు , తండ్రి నారాయణ, వయసు 19 సంవత్సరాలు, కులం ఎస్సీ నేతాకాని, స్టూడెంట్, శంకర్రాజుపల్లి గ్రామం ఏటూరునాగరం మండా, ములుగు. జిల్లా అని తెలిపారు. పట్టుబడ్డ వ్యక్తి నుంచి స్వాధీన పరచుకున్న వస్తువులు డ్రై గంజా 475 గ్రాములు 1 ప్యాకెట్లో వివో ఫోన్, స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు.

## వాహనాలను తిరిగి పొందడానికి ఆరు నెలల గడువు

* సరైన పత్రాలు చూపించి యజమానులు తమ వాహనాలను తిరిగి పొందవచ్చు.
* జిల్లా పోలీస్ మోటార్ వాహనాల అధికారి ఓ సుధాకర్ రావు.

భద్రాద్రి బ్యూరో నేడు న్యూస్; జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు కేసులతో సంభంధం ఉన్న 116 ద్విచక్ర వాహనాలు మరియు 10 ఇతర వాహనాలు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ అయిన హేమచంద్రపురం నందు ఉంచ డం జరిగిందని జిల్లా పోలీస్ మోటార్ వాహనాల అధికారి ఓ.సుధాకరరావు తెలిపారు.ఇట్టి వాహనాలకు సంబంధించి సరైన పత్రాలను చూపించి తమ వాహనాలను ఈ రోజు నుండి 6 నెలల లోపు పొందవచ్చునని ఈ రోజు ఒక ప్రకటనలో వెల్లడించారు.ముందుగా ఈ వాహనాలకు సంబంధించి సరైన పత్రాలను సంబంధిత పోలీస్ స్టేషన్లలో సమర్పించి అక్కడి నుండి రుజువు పత్రాన్ని పోంది మోటారు వాహనాల అధికారి కార్యాలయంలో సమర్పించి తిరిగి వారి వాహనాన్ని పొందవచ్చని తెలిపారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సూచనల ప్రకారం ఈ అన్ క్లైమేడ్ వాహనాల జాబితాను జిల్లా పోలీస్ సోషల్ మీడియా ఖాతాల్లో ఉంచడమైనదని తెలిపారు.కావున ఇట్టి వాహనాల యజమానులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని మోటార్ వాహనాల అధికారి కోరారు.

## దొడ్డి కొమరయ్య జీవితం నేటి తరాలకు ఆదర్శం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

భద్రాద్రి బ్యూరో నేడు న్యూస్ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య చూపిన స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య స్ఫూర్తిని కొనసాగించాలని చెప్పారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తలచుకోగానే మొదటగా గుర్తుకు వచ్చేది పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అని చెప్పారు. దొడ్డి కొమురయ్య 1927 లో ఉమ్మడి వరంగల్ జిల్లా కడివెండి గ్రామంలో గొర్రె కాపరుల కుటుంబంలో జన్మించారని చెప్పారు. దొడ్డి కొమురయ్య ఒక మహోన్నత ఉద్యమానికి ఆద్యుడవడం తెలంగాణ ప్రజలకు గర్వకారణం అన్నారు. దొడ్డి కొమురయ్య అమరత్వం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి ప్రతీక అని, భూమి, భుక్తి, విముక్తి పోరాట ఉద్యమంగా మారడానికి కొమురయ్య ప్రధాన కారణమని చెప్పారు. దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో చూపిన స్ఫూర్తిని కలెక్టర్ కొనియాడారు.తెలంగాణ ప్రజల కొరకు మహనీయుల చేసిన త్యాగాలు నేటి తరానికి తెలియచేసేందుకు ప్రభుత్వం ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇందిరా, కలెక్టరేట్ ఏవో రమాదేవి మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు, బిసి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బొందల గడ్డను కూడా వదలరా?

* స్మశాన వాటికలో ప్రభుత్వ స్థలం కబ్జా
* సమాధుల మీద మట్టి పోసి అక్రమంగా రోడ్డు నిర్మాణం
* ఓ వెంచర్ కోసం అక్రమంగా రోడ్డు నిర్మాణం
* రెవెన్యూ అధికారుల తనిఖీలు

మేడ్చల్ నేడు న్యూస్ ఆక్రమణదారులు ఎంతకు తెగిస్తున్నారు అంటే.. చివరకు బొందల గడ్డను సైతం వదలడం లేదు. ఓ వెంచర్ సౌలభ్యం కోసం స్మశానంలోని ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమంగా రోడ్డును నిర్మించారు. అడ్డం వచ్చిన సమాధుల పైన మట్టిని పోసి వాటిపై నుంచే రహదారిని నిర్మించారు. ఈ ఘటన మేడ్చల్ మండలం శ్రీరంగవరం గ్రామంలో చోటుచేసుకుంది.

**ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి**

మేడ్చల్ మండలం శ్రీరంగవరం గ్రామంలోని 218 సర్వేనెంబర్



లో ఉన్న స్మశాన వాటిక అవతల వైపు ఓ పేరు పొందిన సంస్థ ఓ వెంచర్ ను ఏర్పాటు చేసింది. అయితే ఈ వెంచర్ కు వెళ్లడానికి



దారి లేకపోవడంతో స్మశానంలోని ప్రభుత్వ స్థలంపై ఆ వెంచర్ యజమానుల కన్ను పడింది. వెంటనే స్మశాన వాటికలోని ఖాళీ ప్రదేశంలో రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. రోడ్డు పక్కన పెద్ద పెద్ద గోతులు తవ్వి అందులో నుండి వచ్చిన ఎర్ర మట్టితో రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. రోడ్డుకు అడ్డం వచ్చిన సమాధులపై మట్టిని పోసి వాటిపై నుండే రోడ్డును నిర్మించారు. సదరు సంస్థ చేపట్టిన వెంచర్ వరకు ఈ రోడ్డు నిర్మాణం చేసుకున్నారు. అంతకు ముందు ఆ ప్రాంతంలో ఉన్న పంట పొలాలకు వెళ్లేందుకు వేసుకున్న రహదారిని మూసివేసి స్మశాన వాటిక లో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి అందులో అక్రమంగా రోడ్డును వేశారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు స్మశాన వాటికను కూడా వదలడం లేదు అంటూ ముక్కున వేలేసుకుంటున్నారు.

**రెవెన్యూ అధికారుల తనిఖీలు**

శ్రీరంగవరంలోని స్మశాన వాటిక లోని ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి రోడ్డు నిర్మించారు అంటూ అందిన ఫిర్యాదుల మేరకు రెవెన్యూ అధికారులు తనిఖీలు. స్మశాన వాటికలోని ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి అక్రమంగా రోడ్డును నిర్మించడాన్ని గుర్తించారు. జెసిబి తో రోడ్డుకి ఇరువైపులా తవ్వి రోడ్డును నిరుపయోగం అయ్యేలా చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ కుమార్, రెవెన్యూ సిబ్బంది రాజు పాల్గొన్నారు

## బస్సు సౌకర్యం కల్పించండి

* మేడ్చల్ డిపో మేనేజర్ కు విజ్ఞప్తి



మేడ్చల్ నేడు న్యూస్:మేడ్చల్ పట్టణంలోని రాఘవేంద్ర నగర్, బాలాజీ నగర్ మీదుగా ఆర్టీసీ బస్సు నడపాలని ఆ కాలనీవాసులు డిపో మేనేజర్ కు గురువారం వినతి పత్రం సమర్పించారు. షామీర్పేట వైపు వెళ్లే బస్సులను బాలాజీ నగర్, కేఎల్ ఆర్ నగర్, రాఘవేంద్ర నగర్ గా మీదుగా నడిపితే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అలాగే విద్యార్థుల సమయసారానికి అనుగుణంగా బస్సును నడిపించాలని కోరారు. ఇందుకు డిపో మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్యపాల్ రెడ్డి ,మురళి,మహిపాల్ రెడ్డి, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య కురుమ 98 వ జయంతి



వలిగొండ, నేడున్యూస్: వలిగొండ పట్టణ కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య కురుమ 98 వ జయంతిలో భువనగిరి శాసనసభ్యులు కుం భం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాల వేసి ఘనంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్ట ణ అధ్యక్షులు కంకల కిష్టయ్య ఎమ్మె లింగ స్వామి కురుమ సంఘం మండల అధ్యక్షు డు ఎమ్మె లక్ష్మయ్య ఆధ్వర్యంలో చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మ న్లు భీమా నాయక్,నరేష్ రెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు కుంభం విద్యాసాగర్ రెడ్డి కుంభం వెంకట్ పాపిరెడ్డి మాజీ సర్పం చులు పబ్బు ఉపేందర్ బోస్, బొల్ల లలితా శ్రీనివాస్ ఉలిపె మల్లేశం గరిసె రవి బీసీ సం ఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి బత్తిని లింగయ్య బత్తిని సహదేవ్ కొండూరు భాస్కర్ చిట్టెడు జనార్ధన్ రెడ్డి గూడూరు శివశాం త్ రెడ్డి పలుసం సతీష్ గౌడ్ చెరుకు శివయ్య గుర్రం లక్ష్మారెడ్డి కాసుల వెంకన్న పాలకూర వెంకన్న ఈతాప రాములు ఎమ్మె మల్లేశం ఎమ్మె లచ్చయ్య,పాశం స్వామి,ఎమ్మె కుమా ర్,ఎమ్మె శేఖర్,బచ్చె చంద్రమౌళి తుమ్మల శ్రీనివాస్,ఐటిపాముల రవీందర్,బత్తిని సత్య నారాయణ,బుగ్గ ఉదయ్,బాతరాజు బాల నరసింహ,మైసొళ్ల యాదగిరి మైసొళ్ల ప్రవీణ్,మోటే పరంధాములు,బత్తిని వరుణ్, అరుణ్,కొండూరు సాయి,రాపోలు, శ్రీనివాస్ ఉక్కుర్తి స్వామి, మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు మరియు కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడు సన్న బియ్యం తినాలి అన్నదే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



వలిగొండ, నేడున్యూస్: ఈరోజు వలిగొండ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ దుకా ణాల ద్వారా అందజేస్తున్న ఉచిత సన్న బియ్యం పంపిణీ చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.భారతదేశంలో ఈ పథకం ప్రవేశ పెట్టిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు ప్రస్తుతం దొడ్డు బియ్యం సరఫరా చేయబడుతున్నాయని కానీ దానిని తినకుండా కిలో రూ.10కి రైస్ మిల్లర్లకు అమ్ముతున్నారు.రైస్ మిల్లర్లు బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి కిలో రూ.50కి అమ్మి కోట్లు సంపాదిస్తున్నారు అన్నారు, అందుకే ప్రభుత్వం సన్న బియ్యం అందించా లని నిర్ణయించిందని అన్నారు.ఈ ప్రభు త్వం మహిళలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిం దని ఉచిత బస్సు,గృహ జ్యోతి,ఇందిరమ్మ ఇండ్ల పథకాలతో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిందన్నారు.త్వరలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు అందజేస్తామని అన్నారు, అదే విదంగా యువతకు రాజీవ్ యువ వికాసం ద్వారా జీవనోపాధి కల్పిస్తామని అన్నారు, అన్ని వర్గాలకు మేలు చేసే కార్యక్రమం ఈ ప్రభుత్వం చేస్తుందని అన్నారు.గత ప్రభు త్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింద ని అన్నారు, అయిన కాంగ్రెస్ ప్రభుత్వం సియం రేవంత్ రెడ్డి గారు అన్ని పథకాలను అందజేస్తున్నారని అన్నారు. నియోజకవర్గా న్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చల్లాకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన గంట కళావతి



పరకాల నేడు న్యూస్:పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పరకాల పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి. గురువారం పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి పెళ్లిరోజు వేడుకల సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపి ఇలాంటి పెళ్లి రోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని రాబోయే రోజుల్లో మళ్లీ ఆయన పరకాల ఎమ్మెల్యేగా గెలుపొంది ఉన్నతమైన పదవులు పొంది పరకాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

## కోనో కోర్పస్ చెట్లను తొలగించాలని కాప్రా డిప్యూటీ కమిషనర్‌ని కలిసిన కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



నేడు న్యూస్ కాప్రా : కుషాయిగూడ ప్రధాన రహదారి మధ్యలో హరిత హారం పేరిట గత ప్రభుత్వం కోనో కార్పస్ మొక్కలను నాటడం జరిగింది. అయొక్క మొక్కలు పెరిగి పెద్దవయ్యి నేడు మహా వృక్షం లా తయారై నేడు కుషాయిగూడ ప్రజల ఆరోగ్యం మీద తీవ్ర చెడు ప్రభావం చూపుతున్నాయి. ఈ కోనో కార్పస్ చెట్ల వల్ల ఒక్క ఉపయోగం కూడా లేకపోవడమే కాకుండా ఈ చెట్లు విడిచే కార్బన్ డయాక్సైడ్ పీల్చడం వలన కుషాయిగూడ ప్రజలకు మరియు కుషాయిగూడ వర్తక వ్యాపారాలకు ఊపిరి తిత్తుల సమస్యలు మరియు గుండె సంబంధిత వ్యాధులు తలెత్తుతున్నాయి అని తెలుసుకొని నేడు కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్ ఆధ్వర్యంలో కాప్రా మున్సిపల్ డిప్యుటీ కమిషనర్ జగన్ ని కలిసి ఈ యొక్క ప్రజల ఆరోగ్యలను దెబ్బ తీసే కోనో కోర్పస్ చెట్లను వెంటనే తొలగించి అట్టి ప్రదేశంలో మంచి అక్సీజన్ ఇచ్చే చెట్లను నాటవలసిందిగా కోరి వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు చల్లా ప్రభాకర్, కొడకండ్ల యాదయ్య, క్యాత దినేష్, కృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి



వలిగొండ, నేడున్యూస్: మండల పరిధిలోని ఆరూరు గ్రామానికి చెందిన మన్యం లింగ య్య గుండెపోటుతో మృతి చెందగా మృతు ని కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిం చారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షు లు బుర్ర నరసింహ మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు,కే కరుణాకర్, మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ డి అంజయ్య చారి,ఎంముత్యా లు పాల సంఘం డైరెక్టర్ బి శ్రీశైలం పాల సంఘం డైరెక్టర్,ఆర్ సత్తయ్య సిహెచ్ శ్రీనివా స్ కే నరేష్ పి సంపత్ జి లక్ష్మణ్ మర్రి నర సింహ యం మొగులయ్య ఏ స్వామి ఎండి షరీఫ్ వెలిమినేటి పెంటయ్య కె కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారునితో ర్యాండంగా తనిఖీ నిర్వహించి ఆరా తీసిన సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్

**అర్జీలు నాణ్యతగా పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది జెసి శుభం బన్సల్**



కోట, నేడు న్యూస్: ప్రభుత్వం పీజీ ఆర్ ఎస్ అర్జీల నాణ్యతగా పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, అర్జీదారుని సంతృప్తి మేరకు పరిష్కరించాలని తిరుపతి జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్ పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పిజిఆర్ఎస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం సకాలంలో అర్జీదారుల సంతృప్తి మేరకు క్షేత్రస్థాయిలో జరుగుతున్నాయా లేదా అని పరిశీలనలో భాగంగా గురువారం జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్ పీజీ ఆర్ ఎస్ అర్జీదారు అయిన కాపులూరు శ్రీహరి, కోట మండలం వాస్తవ్యులు తమ పొలం జాయింట్ ఎల్పిఎం నందు ఉన్నదని రీ సర్వే చేపట్టి తమ భాగం విభజించి చూపాలని పిజిఆర్ఎస్ నందు అర్జీ సమర్పించిన మేరకు సంబంధిత తహసిల్దార్ సకాలంలో పరిష్కరించారా సమస్య పరిష్కారమైందా అని గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాతో కలిసి అర్జీదారుని గృహ సందర్శన చేసి ఆరా తీశారు. అర్జీదారు సంతృప్తికరంగా తమ సమస్య పరిష్కారానికి అధికారులు సకాలంలో చర్యలు చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట తాసిల్దార్ విఆర్ఓ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ డిపో మేనేజర్‌కు విజ్ఞప్తి



మేడ్చల్ నేడు న్యూస్ మేడ్చల్ పట్టణంలోని రాఘవేంద్ర నగర్, బాలాజీ నగర్ మీదుగా ఆర్టీసీ బస్సు నడపాలని ఆ కాలనీవాసులు డిపో మేనేజర్ కు గురువారం వినతి పత్రం సమర్పించారు. షామీర్పేట వైపు వెళ్లే బస్సులను బాలాజీ నగర్, కేఎల్ ఆర్ నగర్, రాఘవేంద్ర నగర్ గా మీదుగా నడిపితే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అలాగే విద్యార్థుల సమయసారానికి అనుగుణంగా బస్సును నడిపించాలని కోరారు. ఇందుకు డిపో మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్యపాల్ రెడ్డి ,మురళి,మహిపాల్ రెడ్డి, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ఎనిమినేటర్లకు రావలసిన ఇన్సెంటివ్ చెల్లించండి



మేడ్చల్ నేడు న్యూస్: నసమగ్ర కుటుంబ సర్వేలో పనిచేసిన ఎనిమిరేటర్లకు ఇన్సెంటివ్ వెంటనే ఇవ్వాలని అల్వాల్ కమిషనర్ కు అందజేసిన వినతి పత్రంలో ఆశ యూనియన్ సహాయక జిల్లా కార్యదర్శి కోమలత కోరారు. అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని ఎన్యుమరేటర్స్ సమగ్ర కుటుంబ సర్వే చేయించుకుని ఐదు నెలలు పూర్తయినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం ఇస్తానన్న ఇన్సెంటివ్ ఎన్యుమరేటర్ల ఖాతాలో చేరలేదని ఆరోపించారు. పగలు రాత్రి అని తేడా లేకుండా ఎప్పుడంటే అప్పుడు అధికారులు ఒత్తిడి చేసి మరి సమగ్ర కుటుంబ సర్వే పూర్తి చేయించుకున్నరు కానీ ఇన్సెంటివ్ గురించి అడిగితే మాత్రం మాకు తెలియదు పైనుంచి రాలేదు అని మభ్యపెట్టే మాటలు చెబుతున్నారని విమర్శించారు. అధికారులు వెంటనే స్పందించి ఎనిమరేటర్స్ కు రావాల్సిన ఇన్సెంటివ్ ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.


## మొయినాబాద్‌లో భారీ వర్షం



మొయినాబాద్, నేడు న్యూస్ : గత కొన్ని రోజులుగా తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో అవస్థలు పడుతున్న ప్రజలకు గురువారం సాయంత్రం కొంత ఉపశమనం కలిగింది. గురువారం సాయంత్రం 4 గంటల సమయంలో ఒక్కసారిగా ఇదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో ప్రజలు కొంత ఉపశమనం పొందారు. వాహనదారులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## సీతారాముల కళ్యాణం కి 25000 వేలు విరాళం ఇచ్చిన

ఠాకూర్ భవాని సింగ్



కీసర,నేడు న్యూస్ : మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా దమ్మగూడ మున్సిపాలిటీ బండ్లగూడ లో శ్రీరామనవమి పురస్కరించుకొని రాములవారి కళ్యాణానికి బండ్లగూడ వాస్తవ్యులు ఠాకూర్ భవాని సింగ్ 25000( అక్షరాల 25 వేల రూపాయలు) విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ గండి యాదగిరి గౌడ్, మాజీ ఎంపీటీసీ ఊట్కూరు నరసింహ గౌడ్, మాజీ వార్డ్ సభ్యులు పోలు సంతోష్ గౌడ్ ఠాకూర్ గోవింద్ సింగ్, ఠాకూర్ శివపాల్ సింగ్, ఠాకూర్ బాలాజీ సింగ్, ఠాకూర్ విక్రమ్ సింగ్ గ్రామ పెద్దలు రామ భక్తులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల మోకాళ్ళ గుంపు విద్యార్థులకు టీ షర్ట్ వితరణ

**బానోత్ వంశీ కృష్ణ దివ్య దంపతుల గారాలపట్టి మౌక్తిక నైరా జన్మదినం సందర్భంగా టీ షరట్స్ పంపిణీ.**



కారేపల్లి నేడు న్యూస్. మండల కేంద్రమైన మోకాల గుంపు గ్రామంలోని MPPS మోకాళ్ళ గుంపు పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు టీ షర్టు పంపిణీ ప్రధానోపాధ్యాయులు అజ్మీరా వీరు నాయక్ గారి ఆధ్వర్యంలో పోలంపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ధారావత్ భద్రు నాయక్, గుగులోత్ తేజ్యా నాయక్ గార్ల చేతులమీదుగా పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజ్మీర వీరు నాయక్ మాజీ సర్పంచ్ దారావత్ బద్రు నాయక్ , తేజ్యా నాయక్, దారావత్ మునిరామ్, పోలంపల్లి ప్రధానోపాధ్యాయులు కామల్ల సుందరయ్య, అజ్మేరా దస్రు నాయక్, అంగోత్ రమేష్, వర్స మోహన్ చీమల అజయ్ వాసం నాగమణి, సుజాత తదితరులు పాల్గొని బానోతు వంశీకృష్ణ గారి దంపతులకు కృతజ్ఞతలు తెలియజేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న మౌక్తిక నైరాకు శుభాకాంక్షలు తెలియజేశారు. మోకాళ్ళ గుంపు గ్రామస్తులు, గ్రామ పెద్దలు,విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులపై చూపిస్తున్న కృషి, మంచి కార్యక్రమం చేస్తున్న ప్రధానోపాధ్యాయులు అజ్మీరా వీరు నాయక్ గారిని అభినందించడం జరిగింది.

## పెండింగ్ పనుల విషయంపై సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే




కూకట్ పల్లి,నేడు న్యూస్ : గురువారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తో కలిసి మున్సిపల్ కార్యాలయంలో అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇందులో ప్రధానంగా నియోజకవర్గం లోని చెరువులు,నాళాల అభివృద్ధికి సంబంధించి గతంలో నిధులు మంజూరయ్యి పనులు ప్రారంభించిన వాటిని త్వరితగతిని పూర్తిచేసే విధంగా.అలాగే రాబోయే వర్షాకాలం దృష్ట్యా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకునే విధంగా ఉండాలని చర్చించారు. ముఖ్యంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా నియోజకవర్గంలోని తొమ్మిది చెరువులు నాళాలు అభివృద్ధి చేసేటప్పుడు వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఇందులో భాగంగా సున్నం చెరువుకు కల్వర్టు నిర్మించాలని అక్కడున్న స్థానికులకు సరైన ఏర్పాట్లు చూడాలని సూచించారు.అలాగే ఐడియల్ చెరువు నుంచి కూకట్పల్లి డిపో వరకు నాలా అభివృద్ధి పనులను పర్యవేక్షించి దానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించడం జరిగింది.ఫతేనగర్ లోని దీన్ దయాల్ నగర్ నాలా వద్ద అక్కడ నిరుపేదలకు ఇబ్బంది లేకుండా స్థలాన్ని సేకరించి కల్వర్టు నిర్మాణ పనులు కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు.బోయిన్పల్లి అస్మత్ పేట చెరువుకు సంబంధించి రోడ్డు నిర్మాణం చేపట్టి చెరువుసుందరీకరణం చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా స్థానికంగా ఉండే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా టిడిఆర్ విషయంలో కానీ ,స్థల సేకరణ విషయంలో కానీ సమస్యలు తలెత్త కుండా అన్ని విభాగాలు మరియు సంబంధిత ఓనర్లతో చర్చించి పనులు చేపట్టాలని సూచించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, సబియా గౌసుద్దీన్, పండాల సతీష్ గౌడ్ , ముద్దమ్ నరసింహ యాదవ్ ,పగుడాల శిరీష బాబురావు ,మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్ ,మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసిద్దీన్, ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్, హెచ్ఎండిఏ , SNdP, టౌన్ ప్లానింగ్,రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు..

## దొడ్డి కొమరయ్య విగ్రహానికి నివాళులర్పించిన బండి రమేష్



కూకట్ పల్లి,నేడున్యూస్: తెలంగాణ లో వెట్టి చాకిరి పైన దురాగతాల పైన తిరగబడ్డ తెలంగాణ తొలి తరం పోరాటయోధుడు దొడ్డి కొమరయ్య అని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కొమరయ్య జయంతి సందర్భంగా అంజయ్య నగర్ లోని గొల్ల కురుమ సంఘం వారి పిలుపు మేరకు గురువారం బోయిన్పల్లి డివిజన్ అంజయ్య నగర్ లో ఉన్న ఆయన విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి రమేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో దండగుల యాదగిరి, లక్ష్మయ్య, మల్లికార్జున్ యాదవ్, కనకరాజు, కుంటయ్య, షహేన్షా, మోహన్ ,అశోక్, అస్లాం, అంజాద్, ముస్తాఫ్ అలీ,అక్తర్, గౌస్ ,గోపాల్, శ్రీను, మల్లేష్, సందీప్, వెంకటేష్, ఆనంద్, మహేష్, శివ చౌదరి ,రమణ, శ్రావణి, సభ, ప్రీతి , సల్మా తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం ప్రజా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన, బండి రమేష్



కూకట్ పల్లి,నేడున్యూస్ : ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టే ఏ పథకమైన ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతీ కార్యకర్త నాయకుడి పై ఉందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం ప్రజా పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ఓల్ బోయిన్పల్లి లో పార్టీ కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య గురువారం అంజయ్య నగర్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏదైనా పని అనుకుంటే సాధించి చూపెడతారని అందుకు నిదర్శనం ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అన్నారు. దేశంలో ముందుగా ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు.ఈ పథకం ద్వారా లక్షల మంది పేద ప్రజలకు ఆర్థికంగా ఎంతో లబ్ది చేకూరుతుందన్నారు.గతంలో లావు రకం బియ్యం లబ్ధిదారులు అమ్ముకునేవారని ప్రస్తుతం ఈ సన్న బియ్యం పంపిణీ ద్వారా అలాంటి పరిస్థితి ఏర్పడదన్నారు. అదేవిధంగా పేద, వెనుకబడిన యువతకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు రాజీవ్ యువశక్తి పథకాన్ని ప్రారంభించారన్నారు.ఈ పథకం ద్వారా రూ.50 వేల నుండి నాలుగు లక్షల వరకు ఆర్థిక సాయాన్ని అందిస్తారని ఇందులో 75 శాతం సబ్సిడీ ఇవ్వడం ద్వారా యువతకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు ఈ పథకాన్ని ఉపయోగించుకొని అభివృద్ధి సాధించాలన్నారు. ప్రజలందరూ కార్యకర్తలందరూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి. బండి రమేష్ నాయకత్వం వర్ధిల్లాలి కాంగ్రెస్ జిందాబాద్ అని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో దండగుల యాదగిరి, లక్ష్మయ్య, మల్లికార్జున్ యాదవ్, కనకరాజు, కుంటయ్య, షహేన్షా, మోహన్ ,అశోక్, అస్లాం, అంజాద్, ముస్తాఫ్ అలీ,అక్తర్, గౌస్ ,గోపాల్, శ్రీను, మల్లేష్, సందీప్, వెంకటేష్, ఆనంద్, మహేష్, శివ చౌదరి ,రమణ, శ్రావణి, సభ, ప్రీతి , సల్మా తదితరులు పాల్గొన్నారు.

## మండల భజరంగ్ దళ్ నూతన కమిటీ ఎన్నిక

మొయినాబాద్, నేడు న్యూస్: వ్యక్తి నిర్మాణం, సమాజ హితం కోసం పని చేయాలని విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ పాలమూరు విభాగ్ సంయోజక్ గూడెం రమేష్ అన్నారు. మొయినాబాద్ మండల భద్రంగ్ దళ్ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. రమేష్ మాట్లాడుతూ, ప్రతిఒక్కరూ సనాతన ధర్మ పరిరక్షణ కోసం పనిచేయాలని సూచించారు భజరంగ్ దళ్ మండల సంయోజక్(అధ్యక్షుడి)గా విజయ్ పాండు, సహ సంయోజక్ గా శ్రీధర్ ను ఎన్నుకున్నారు. రమేష్ చారి, కాసుల సురేష్ గౌడ్, భజ్రంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విలాసవంతమైన గెస్ట్ హౌస్

* అనుమతులు నిల్?
* రోజుకు రూ 80 వేలు చార్జ్
* వీకెండ్ వచ్చిందంటే చాలు జోరుగా పార్టీలు



మేడ్చల్ నేడు న్యూస్;అది విలాసవంతమైన గెస్ట్ హౌస్.. ఒక రోజుకు అద్దె రూ 80 వేలు.. వీకెండ్ వచ్చిందంటే చాలు జోరుగా పార్టీలు.. కానీ ఈ గెస్ట్ హౌస్ కు అనుమతులు నిల్.. ఈ విలాసవంతమైన గెస్ట్ హౌస్ నగరంలోని ధనికుల కాలనీలో ఉంది అనుకుంటే పొరపడినట్లే.. ఇది మేడ్చల్ మండలం శ్రీ రంగ వరం గ్రామ శివారులో ఉంది.

**ఈ గెస్ట్ హౌస్ కు ఎలాంటి అనుమతులు లేవు?**

ఈ విలాసవంతమైన గెస్ట్ హౌస్ కు ఎలాంటి అనుమతులు లేవని ఆరోపణలు ఉన్నాయి. నాలుగైదు ఏళ్ల నుండి ఎలాంటి అనుమతులు లేకుండానే గెస్ట్ హౌస్ ను అద్దెకిస్తూ దండిగా దండుకుంటున్నారు. వీకెండ్ వచ్చింది అంటే చాలు ఈ గెస్ట్ హౌస్ ఫుల్ బిజీగా ఉంటుంది. డిజె సౌండ్స్ తో ఆ ప్రాంత మంతా దద్దరిల్లుతుంది. ఈ గెస్ట్ హౌస్ ఓ వెంచర్ కు సంబంధించిన యజమానిదని తెలుస్తుంది. రోజుకు 80 వేల రూపాయలు చార్జి చేసే గెస్ట్ హౌస్ యాజమాన్యం గ్రామపంచాయతీకి మాత్రం చిల్లి గవ్వ పన్నులను చెల్లించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. దీనివల్ల గ్రామపంచాయతీకి రావాల్సిన ఆదాయానికి గండి పడుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంలో జిల్లా అధికారులు సమగ్ర విచారణ జరిపించాలని స్థానికులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అణచివేతలకు పాల్పడుతుంది



బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అనంతరెడ్డి, మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి

మొయినాబాద్, నేడు న్యూస్ : ప్రజాపాలన పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం అణచివేతలకు పాల్పడుతోందని ఇదేనా మీరు చెప్పిన ప్రజాపాలన అని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి అనంతరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి, ప్రశ్నించారు. గురువారం మెయినాబాద్ మున్సిపల్ కేంద్రం లోని మొయినాబాద్ లో మండల పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధి ప్రతి ఒక్కరూ స్వాగతిస్తారని కానీ అభివృద్ధి పేరుతో విద్యాసంస్థలకు చెందిన 400 ఎకరాల భూమిని అమ్మకానికి పెట్టడం అన్యాయమన్నారు. గత ప్రభుత్వం భూములు విక్రయించినప్పుడు నీతులు చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎందుకు అమ్ముతున్నారని ప్రశ్నించారు. ప్రజాపాలన పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం అణచివేతలకు పాల్పడుతోందని.. ఇదేనా మీరు చెప్పిన ప్రజాపాలన?.. రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడే రాహుల్ గాంధీ హైదరాబాద్ లోని హెచ్ సియులో జరుగుతున్న అరాచకం కనిపించడం లేదా అని ప్రశ్నించారు. హెచ్ సియు లో ప్రభుత్వ దమనకాండ తెలంగాణకు మాయని మచ్చగా మారిందని ఆరోపించారు. విద్యాసంస్థల భూములను కాపాడేందుకు పోరాటం చేస్తున్న విద్యార్థులపై పోలీసుల దాడిని ఖండిస్తున్నామని పార్టీలకు అతీతంగా 400 ఎకరాల భూమిని కాపాడుకుంటామని స్పష్టం చేశారు. ఆ కార్యక్రమంలో నాయకులు కొత్త నర్సింహ్మారెడ్డి, ముదిగొండ రవియాదవ్, మోర శ్రీనివాస్, రవుఫ్, జయవంత్, సుధాకర్ యాదవ్, కొత్త మానిక్ రెడ్డి, సురేందర్ గౌడ్, షాబాద్ ప్రవీన్, పరమేష్, తిరుపతిరెడ్డి, జల్లెల మల్లేష్ యాదవ్, కుమ్మరి రాము, అంజయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

పాల్గొన్న డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి



మేడ్చల్ నేడు న్యూస్;తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలను మేడ్చల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. దొడ్డి కొమురయ్య కురుమ చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు హాజరై పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అమరుడు,తెలంగాణ రైతాంగా సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన మహాయోధుడని కొనియాడారు.చిన్న వయసులోనే పోరాడి వీరమరణం పొందిన దొడ్డి కొమురయ్య ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ పట్టణ సొసైటీ మాజీ డైరెక్టర్,మేడ్చల్ మండల కురుమ సంఘం అధ్యక్షులు గౌర్ల ఎర్ర భీరప్ప కురుమ,గిర్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ చీర్ల బాలప్ప కురుమ,మేడ్చల్ పట్టణ కురుమ సంఘం అధ్యక్షులు గౌర్ల మధు కురుమ, మేడ్చల్ పట్టణ కురుమ సంఘం ఉపాధ్యక్షులు ఒగ్గు సురేష్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ, మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి, మేడ్చల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జనగాం నాగరాజు గౌడ్,మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ,మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు పెంజర్ల స్వామి కొడే మహేష్ కురుమ ,మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ్మా రెడ్డి,మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారామణ, దుబ్బ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాకకు నీళ్లు ఇవ్వకుంటే రైతులతో మల్లన్న సాగర్ ముట్టడిస్తాం



రైతులు గోస పడుతుంతే నిమ్మకు నీరెత్తినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం

దుబ్బాక కు నీళ్లు హైద్రాబాద్ కు తీసుకెళ్లే ఉద్యమిస్తాం

ప్రభుత్వాన్ని హెచ్చరించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

ఉమ్మడి మెదక్ బ్యూరో నేడు న్యూస్ రైతులు గోస పడుతుంతే కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంది. మల్లన్న సాగర్ ఉప కాల్వల ద్వారా దుబ్బాకకు నీళ్లు ఇవ్వకుంటే రైతులతో మల్లన్న సాగర్ ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని దుబ్బాక ఎమ్మెల్యేకొత్త ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. గురువారం దుబ్బాక మండలంలోని పెద్ద గుండవెల్లి లో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు, రైతులతో కలిసి సాగునీటి వ్యవస్థను పరిశీలించారు.బుల్లెట్ వాహనం మీద కుంటలకు, చెరువులకు, కాలువల వెంట కలియ తిరిగారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లన్న సాగర్ నిర్మాణం మూలంగా తమ గ్రామాలు కోల్పోవడం తో పాటు రోడ్లు దెబ్బతిన్నాయన్నారు.మా దగ్గర వెంటనే కాలువలు పూర్తి చేసి దుబ్బాక నియోజకవర్గ రైతంగానికి నీళ్లు ఇవ్వాలని లేని పక్షంలో హైదరాబాద్ వెళ్లే మల్లన్న సాగర్ నీళ్లను అడ్డుకుంటామన్నారు. రైతులకు నీళ్లు ఇవ్వని పక్షం లో తెలంగాణ ఉద్యమం తరహా మరో ఉద్యమం నిర్మిస్తామని ఆయన పేర్కొన్నారు.పెద్దగుండవెల్లి పరిసర గ్రామాలకు ఎల్లారెడ్డి పేట నుండి ఎత్తిపోతల ద్వారా సాగునీరు అందించడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు.సన్న బియ్యం కార్యక్రమం అంటూ కొబ్బరికాయలు కొడుతున్న కాంగ్రెస్ నాయకులకు రైతుల బాధలు పట్టవా అని విమర్శించారు.తాము అధికారం లోకి వొస్తే వెంటనే కాలువలు పూర్తి చేసే వారమన్నారు.

ఈ కార్యక్రమంలో ఆయన వెంటనే దుబ్బాక మాజీ జడ్పీటీసీ కడతల రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చిన్ని సంజీవ్ రెడ్డి, రొట్టె రాజమౌళి, గ్రామ అధ్యక్షులు మల్లుగారి ప్రేమ్ కుమార్, వేణు, పంజ సత్య నారాయణ, పెద్ద గుండవెల్లి, అప్పనపల్లి గ్రామాల రైతులు ఉన్నారు.

## ప్రభుత్వంపై బీజెపి నాయకుల నిరసన



కూకట్ పల్లి: నేడు న్యూస్ వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ యన్ వంశీ రెడ్డి ఆధ్వర్యంలో వివేకానంద నగర్ లోని వివేకానంద స్వామి విగ్రహం దగ్గర గురువారం హెచ్ సి యు అడవి ప్రాంతాన్ని అన్యాక్రాంతం చెస్తున్న ప్రభుత్వంపై నిరసనగా ప్లకార్డుల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.వివేకానంద నగర్ భారతీయ జనతా పార్టీ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ యన్ వంశీ రెడ్డి మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం తమ భూమిగా వర్ణించుకుంటున్న కంచన గచ్చిబౌలి హెచ్. సి .యు అటవీ ప్రాంతాన్ని నిర్మానుషంగా అందులో ఉన్న జీవరాశులకు నివాసాని కోల్పోయే విధంగా మరియు దేశానికి జాతీయ పక్షి అని చెప్పుకునే మనం ఈరోజు మన రాష్ట్ర ప్రభుత్వం మన జాతీయ పక్షికి మనుగడ లేకుండా పర్యావరణానికి తీవ్ర నష్టాన్ని కలిగించే విధంగా కాంక్రీట్ జంగల్ గా సృష్టించి భవిష్యత్తు కాలంలో హైదరాబాదుకు తీవ్రమైన ప్రకృతి ప్రక్రూపానికి గురయ్యే విధంగా చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తన చర్యలను వెంటనే వెనక్కి తీసుకొని ప్రకృతిని రక్షించాలని డివిజన్ అధ్యక్షులు వంశీ రెడ్డి డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు శ్రీహరి యాదవ్, నర్సింగరావు, శంకరన్న, శ్రీనివాస్, గోపాలరావు ,రేపన్ రాజు, భాస్కర్ రెడ్డి ,వేణు ,మమత, జైయ శ్రీ ,రేణుక ,సందీప్ ,నరేష్ మరియు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## కారేపల్లిలో గిరిజన యువకుల ధర్నా

ట్రైకార్ రుణాలు రద్దు మోసపూరితం గిరిజన సంఘం



కారేపల్లి నేడు న్యూస్. గిరిజన యువతి యువకులకు మంజూరైన ట్రైకార్ రుణాలను రద్దు చేయటాన్ని నిరసిస్తూ గురువారం కారేపల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గిరిజన యువకులు ధర్నా నిర్వహించారు. ట్రైకార్ రుణాలు మంజూరైన వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శిలు అజ్మీర శోభన్, బానోత్ బన్సీలాల్లు మాట్లాడుతూ 2022 23 ఆర్థిక సంవత్సరం గిరిజనులకు ట్రైకార్ ద్వారా మంజూరు చేసిన రుణాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడం గిరిజనులను మోసం చేయటమైనన్నారు. గిరిజనులకు ట్రైకార్ ద్వారా ఒక్కొక్కరికి రూ.లక్ష రుణం మంజూరు జరిగిందన్నారు. మంజూరైన రోజు నుంచి లబ్ధిదారులు రుణం కోసం మండల, జిల్లా కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారన్నారు. మంజూరైన ట్రైకార్ రుణాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించటం దారుణమన్నారు. ట్రైకార్ లో రుణాలు మంజూరైన లబ్ధిదారులకు వెంటనే రుణాలు ఇవ్వాలని, గిరిజన సమస్యలపై ఈనెల 7న గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ చేపట్టితున్నట్లు తెలిపారు. దీనిని గిరిజనులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జరిగిన గిరిజన సంఘం నాయకులు జాటోత్ కిషన్, మాలోత్ శ్రీను, అజ్మీర శ్రీను, భూక్య పవన్, భూక్య లక్ష్మణ్, మాలతి, మంచా తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ చలాన్లను వెంటనే చెల్లించుకోండి

మొయినాబాద్, నేడు న్యూస్ : వాహనదారులు తమ వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లను వెంటనే చెల్లించుకోవాలని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఎస్ఐ ప్రభాకర్ సూచించారు. గురువారం హైదరాబాద్బీజాపూర్ జాతీయ రహదారి హిమాయాత్ నగర్ చౌరస్తా సమీపంలో రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు గురువారం చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు వాహనాలను తనిఖీ చేశారు. ఎస్ఐ ప్రభాకర్ మాట్లాడుతూ మైనర్లకు ద్విచక్ర వాహనాలను ఇవ్వవద్దు అని ఇస్తే బండి యజమానితో పాటు మైనర్ పై ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవడం హెచ్చరించారు. అలాగే మద్యంతాగి వాహనాలను నడిపితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు వాహనదారులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. హైదరాబాద్బీజాపూర్ జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ట్రాఫిక్ పోలీసుల సూచనలను పాటించాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది ఉన్నారు.

# దుబ్బాక అభివృద్ధి ముమ్మాటికీ కాంగ్రెస్ తోనే సాధ్యం

కెసిఆర్ హయాంలో ప్రజలకు న్యాయం జరగలేదు

ప్రతిపక్ష ఎమ్మెల్యే సైతం కాంగ్రెస్ తోనే అభివృద్ధి జరుగుతోందనడం సంతోషకరం

ముమ్మాటికీ కెసిఆర్ పాలనలో దుబ్బాక వివక్షకు గురైంది

నిజాలను నిర్భయంగా చెప్పిన ఎమ్మెల్యేకు మా అభినందనలు

దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో నేడు న్యూస్: ముమ్మాటికీ పదేళ్ల కెసిఆర్ పాలనలో దుబ్బాక వివక్షకు గురైంది. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కెసిఆర్ కుటుంబీకులే పదవులు అనుభవించారే తప్ప, ప్రజలకు ఎలాంటి న్యాయం చేయలేదు.ఏది ఏమైనా దుబ్బాక అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం . ప్రతిపక్ష ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గత పదేళ్ల మెదక్ ఎంపీగా ఉండి దుబ్బాక కు ఏం చేయలేదు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే పత్రిక ముఖంగా చెప్పడం సంతోషకరమని దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలోని పోతారెడ్డి పేట, భూంపల్లి గ్రామంలో తహసీల్దార్ మల్లికార్జున్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతూరి వెంకట స్వామి గౌడ్, పార్టీ నాయకులు పేరూడి దయాకర్ రెడ్డి,రేషన్ డీలర్లు స్వామి, ఎల్లం, కుమార్ లతో కలిసి ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా అందిస్తున్న సన్న బియ్యాన్నిరేషన్ కార్డు లబ్దిదారులకు పంపిణీ చేశారు.అనంతరం చిట్టాపూర్, చౌదర్ పల్లి గ్రామాలకు ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా మంజురైన రూ. 20 లక్షల సీసీ రోడ్ల నిర్మాణం పనులకు కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు. అక్బర్ పేట భూంపల్లి మండలానికి చెందిన 20 మంది లబ్దిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఒకటి తర్వాత ఒకటి నెరవేరస్తుందని అందుకు ఉదాహరణే మహిళలకు ఫ్రీ బస్సు , ఉచిత కరెంట్, రైతు భీమా, రైతు బంధు, సన్న వడ్లకు అదనంగా రూ. 500 అందిస్తుందని తాజాగా రేషన్ కార్డు లబ్దిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ చేపట్టిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో జరిగిన రేషన్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా, వాటిని అడ్డుకట్ట వేసేందుకు తగిన చర్యలు తీసుకుందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే సన్న బియ్యం పంపిణికి రైతులు సన్న రకం వడ్లు పండించి మార్కెట్లో అమ్మి ప్రభుత్వానికి ప్రోత్సాహం అందించాలని కోరారు.గత ప్రభుత్వంలాగా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని ప్రభుత్వం తమది కాదని స్పష్టం చేశారు. పదేళ్ల కెసిఆర్ పాలన్లో దుబ్బాక కు ఏం అభివృద్ధి జరగలేదని నిజాలను నిర్భయంగా చెప్పిన ఎమ్మెల్యేకు తాను అభినందిస్తున్నానన్నారు.దుబ్బాక కు 2014 లో స్వర్గీయ ముత్యం రెడ్డి ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులేనని ఆ తర్వాత మళ్ళీ 2024 లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అక్కెనపల్లి బాలనర్స్ గౌడ్, చెరుకు అమర్, ఎనగుర్తి మాజీ సర్పంచ్ గుండ శంకర్, సోలిపేట ప్రసాద్ రెడ్డి, మహిళ నాయకురాలు కూతురు సుమలత చందు,ప్రభాకర్ చారి, బెస్త రమేష్, నవీన్, వేంకట్ యాదవ్, బోయిని పర్శి, బండి నర్స గౌడ్, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.